

# డోనా పౌలా

బలివాడ కాంతారావు

*విహార యాత్రాస్థలి వెనకాలవున్న "విషాదం" డోనాపౌలా. కూ ''డోనా"కూ వున్న స్వంత మైత్రి.*
*ఆ ఇద్దరమ్మాయిల ప్రణయరాగాలనూ పలుకుతున్న అందమైన పాటే యీ కథ!*

**వీడ్కోలు చెప్తూ ఒక మిత్రుడు చమత్కరించాడు "గోవా వెళ్తున్నావు. బాగా కోవా తింటూ... అదృష్టవంతుడివి."**

సరిహద్దు స్టేషను ''కేజిల్‌రాక్" నించీ యే అమ్మాయి తన కళ్ళల్లోనికి చూస్తుందీ, యెలా ఆ ముత్యాల్లాంటి పళ్ళలో నవ్వుతూ గేలం వేద్దామని" ముత్యాలరావు చూస్తున్నాడు. అమ్మాయిల బదులు అడవి యెదురైంది.

పచ్చని అడవి పరుగెత్తుతూ అక్కడక్కడా పూలమలారం చూడ్డానికి ఆగిపోతోంది. వర్షం చప్పున తెరిపిస్తే కిటికీ యెత్తిచూశాడు. కొండమీదపడ్డ వర్షం మలినంలేని జలపాతమై "దూధ్‌సాగర్"గా మెరసి లోయలోనికి వురుకుతోంది. రంగులను మార్చుకుంటూ కదలిన మన్ను తీరం చేరేసరికి మైదాపిండిగా మారిపోయింది. దగ్గరలోనే కప్పల్లాంటి బావులను సహిస్తూ పాముల్లా నదులు ప్రాకుతూ జారుతున్నయ్ మెరుపులు ఆకాశమంతా అల్లుకున్నా వురుములు చెవులను చిల్లులను చేయటంలేదు.

ఇక్కడ కొండలూ. కనుమలూ. నదులూ. సాగరం. అడవులూ. తోటలూ హద్దుమీరి పెరగలేదు. అందుకే అందంగా కనిపిస్తున్నాయ్. వీటిమధ్య. పరిసరాల్లో పెరిగే ప్రజలెలా వుంటారో?

గోవా చేరిన మరుక్షణం నించీ "ప్లయింగ్ కిస్" ఓ అమ్మాయి యిస్తే వచ్చే పులకరింపుకోసం రావు తహతహలాడుతున్నాడు. గిటారు వాయించే ప్రేమికుల్లా తెగ తిరుగుతున్నాడు. ముందు బెంకుకు వెళ్ళాడు. కౌంటరులోనున్న అమ్మాయి మగవాడి మనసును పట్టిలాగేటట్లు. అందాన్నంతా చూపిస్తున్న డ్రెస్సు వేసుకుంది. దరహాసం కలుపుతూ జవాబిస్తున్నదిగానీ తన కళ్ళల్లోనికి చూడటంలేదే? చేపలమ్మే "బాబీ"ల కప్పని అందం అన్ని కోణాల నించీ చూస్తే.అంత వెర్రీ పుట్టిస్తోంది. అటువేపునించి అలాంటి చూపు పొరపాటునైనా లేదు. పైగా తనను చూసి "లేరే" అన్నది. "తీసుకోరా" ఈ చేపలవి అనుకున్నాడు తన హిందీ పరిజ్ఞానంతో. కానీ కొంకిణీలో అది మర్యాదనిచ్చే పదమని తెలుసుకున్నాక మనసు కుదుటపడింది. ఇక్కడ మోటరుసైకిలు టాక్సీలున్నయ్.

పరాయి ఆడది అంత వయ్యారం వలగ బోసుకుని వెనుకనే కూర్చున్నా ఆమెను భద్రంగా నివాసం చేర్చి, అద్దెడబ్బు లందు కుంటున్నాడు ఆ యువకుడు. కూరగాయ ల మేత్త పలుకబారిన అమ్మాయి కుళ్ళిపోతే పడేస్తుందిగానీ బేరంలేదు రాత్రి ఎనిమిదైతే కొట్లు ఒకక్షణం తెరిచి వుంచరు. ఆకాశంలో ఒకచుక్కయినా మెరసి తన గుండెల్లోనికి చూస్తుందంటే- వర్షం- వర్షం- నిత్యం వర్షం. బురద గుంటలను సృష్టించిన వర్షం. ఎర్రని మట్టి నించి పచ్చదనాన్ని పైకి లాగిన వర్షం. పిడు గైనా పడటంలేదు విసిగెత్తి ఒక బార్‌లో దూరాడు. అక్కడక్కడ జోడీలు. వయసు ముదురుతున్నా ఒంటరిగా కూర్చున్న అమ్మాయిలకు కోరికలు ముగరనట్లుంది తనను ఆకర్షించే హంగు లన్నీ బాహాటంగా వదలిన ఒంటరి అమ్మాయిలలో యే ఒక్క చుక్క తన వేపు నిదానించి చూడటంలేదు. చలి వెయ్యకపోయినా వెచ్చదనం కోసం తహ తహలాడించే వాతావరణం తేనె వాసన వేస్తోందని పెగ్ మీద పెగ్గు "కేజూఫెనీ" సేవిస్తే అది పెద్దకిక్కే యిచ్చింది. తన కన్నా హెచ్చు తాగిన ఆడవాళ్ళు కూడా యే వికారం జెందకుండా నెమ్మదిగా గోవుల్లా కదిలిపోయారుగానీ తను గుర్రంలా గెంతుతూ వీధిలో పడ్డాడు.

ఈ గుర్రపు పరుగు ఆగలేదు. పరుగును ఆపించే అతివా తారసపడలేదు. కొండల్లో పడ్డ వర్షం లోయల్లోనికి జారి బావులను సృష్టించి కూర్చోలేదు. ఆ బావుల్లో కలువ పువ్వులు కుప్పలు కుప్పలుగా విడివడ్డాయ్. నారియాల్ పౌర్ణమినించీ ఆకాశంలో చుక్కలు చెదురు చెదురుగా కనిపించాయి. దబోలిమ్ విమానాశ్రయంలో యింత వరకూ కనిపించని హిప్పీలు కనిపిస్తు న్నారు. కెరటాలపై నురగ తగ్గింది. నును పుగా, రుచిగానున్న "బంగడా" చేపలు" బజారులో పడ్డాయి.

బస్సులో కార్నర్ సీటులో కూర్చొని వాస్కో నుంచి కొటాలి వేపు వెళ్తుంటే జౌరీనది సంగమంలో ఓడలు మరమ్మత్తు చేసే కార్ఖానాలలో పని ప్రారంభమైంది. రోడ్డుకు యిరువేపులా కొబ్బరి తోటలు- మధ్యమధ్య పూలమొక్కల మధ్యనున్న ఇళ్ళకు రంగులూ, వెల్లలూ పూస్తున్నారు. కొన్నిచోట్ల వరిచేలు కోస్తున్నారు. కోసిన చేలను కర్రలతో బాది నూర్చుతున్నారు. అక్కడక్కడా చెట్లపై కోతులు, చెట్టు క్రింద [illegible]ంగలి [illegible] చేస్తున్నాడు. నది మధ్య[illegible] తీరంలో చెట్టు కింది గుడి. కాలవ మధ్యలో స్తంభం. ఆ స్తంభంమీద క్రాసు. ఈ శిలువలను యిళ్ళల్లోనూ, రోడ్డువార, సముద్ర తీరాల్లోనూ, గుటలమీద. యిక్కడా అక్కడా కాదు ఎన్నోచోట్ల చూశాడు. దేవాలయాలకు కొదవలేదు. బహుశా దేముడంటే భయమో! పోర్చుగీసు పాలనలో దండన విధానమో, వీళ్ళను మనస్సాక్షిగా మెసలే తత్వాన్ని అలవరచినట్లుంది. అందుకే యిక్కడ దొంగతనాలు లేవు, అలజడి లేదు. ఆవేశాలు లేవు సమ్మెలు లేవు. బేరం లేదు. మార్పులేదు. తను పరాయి దేశంలో వున్నట్లు అనిపించింది.

వర్షాకాలంలో మాయమైపోయిన సూర్యుడు ఈ అక్టోబరులో తీవ్రంగా వున్నాడు. రావు డోనాపౌలా చేరుకునేసరికి

## మల్లెపందిరి

### వీలునామా

దూతి నాయకుడితో అంటోంది. (అమరుకం)


ఏమయ్యా మగవాడా, ఆ మగువ అలా వుంది. పరవాలేదు, నువ్విలాగే ఉండు. నేనేమీ పెళ్ళిగ్రాం పట్టుకురాలేదు.

ఆవిడ వీలునామా రాసేసింది. తన ఆస్తి అందరికీ పంచేసింది. వియోగ జనితమైన దుఃఖాన్నంతనూ దగ్గరివాళ్ళకు అప్పచెప్పింది. తెంపులేని కన్నీటిని బంధువుల కిచ్చేసింది, బెంగను పెద్దల కిచ్చేసింది. తన దైన్యాన్నంతనూ పరి చారికల కిచ్చింది. తాపాన్ని చెలికత్తెల కప్పచెప్పింది. నేడో రేపో పరమశాంతి పొందుతుంది. ప్రస్తుతానికి కష్టం మీద ఊపిరి పీల్చుకొంటోంది.

అని చక్కాపోయింది. ఆ నాయకుడు మేఘాలమీద పరిగెత్తాడో, విమానాల మీద పరిగెత్తాడో.

అచ్ఛిన్నం నయనాంబు బంధుషు కృతం, చింతా గురుష్వర్పితా
దత్తం దైన్య మశేషతః పరిజనే, తాపః సఖీ ష్వాహితః
అద్య శ్వః పరనిర్వృతిం భజతి సా, శ్వాసైః పరం ఖిద్యతే
విస్రబ్ధో భవ, విప్రయోగజనితం దుఃఖం విభక్తం తథా॥

—సౌభరి



పొమ్ము పడగొటకు వాలిపోయింది. అఖాతంపైనున్న ఈ సుందరమైన ప్రదేశాన్ని జెట్టీమీద నిల్చుని చూశాడు. ఎదరగా మార్మగోవా హార్బరు. నీలి తెరలెత్తుకుని, తెల్లని బోటు క్లబ్బు పడవలు యింకా ఒడ్డుకు చేరలేదు. ఎవరైనా హిప్పీ అమ్మాయి కనిపిస్తుందంటే ఒక బోటులోనున్న జంట కబీరు బేడీ. పర్వీన్ బాబీలా వున్నారు. గుప్పెపైపు తలత్రిప్పాడు. స్తంభాల మహల్ పూతీవల మధ్య నించి ఒక ముఖం కనిపించింది. మెట్ల మీద నించి పైకి యెగబ్రాకాడు. అతను వెళ్ళేసరికి ఆ అమ్మాయి అక్కడ లేదు. ఇంకో హిప్పీ మగాడి ప్రక్కన నిల్చొని అరేబియా సముద్రం వేపు చూస్తోంది. ఇద్దరూ ఖద్దరు వస్త్రాలతో నున్నారు. సిల్కులాంటి జుత్తుతో సహా విడిచిపెట్టిన అందాన్ని చుట్టూచేరిన మన యాత్రీకుల్లో చాలమంది చూస్తున్నారు. కొంతసేపట్లో యిద్దరిలో యేదో జగడం వచ్చినట్లుంది. వాడు గబగబ మెట్లు దిగిపోయాడు. తరవాత టాక్సీ యెక్కిపోయాడు.

ఒంటరిగా ఆ అమ్మాయి అలా చాలా సేపు సముద్రంవేపే చూస్తోంది. నీలి


**అరబ్ దేశాలలో ఉద్యోగం**

ఇరాన్, ఇరాక్, కువైట్, లిబియా, అబుదబి, దుబాయ్ మరియు సౌదీ అరేబియాలలో ఉద్యోగం పొందుటకు ఆశక్తి కలవారు పూర్తి సమాచారం కోసం వ్రాయండి.

FOREIGN SERVICE
GUIDES (F-3) P B No 8020
DELHI-110 009



FREE FREE

**తెల్ల మచ్చలు**

"శ్వేత్రమోచన్" ఆయుర్వేద ఔషధాన్ని వాడిన మచ్చల రంగు మూడు దినములలో మారగలదు. వేలకొలది ప్రజలు దీనిని గొప్పగా కొనియాడి యున్నారు. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపుతాము వెంటనే వ్రాయండి.

INDIRA AYURVED Bhavan (4)
P O Katri Sarai (Gaya)


## బాల గోపాలం



ఒక్కోమెట్టూ ఎక్కుతున్నా !

ఫొటో : కె. వి. ఎస్. లక్ష్మి, పటమట

నీటిలో క్రుంగిన సూర్యుడు యెరుపుఛాయ నింకా ఆకాశం మీద వెదజల్లుతున్నాడు. ఎర్రని పక్షులెగురు తున్నట్లు కదులుతున్న మేఘాలు రాను రాను ఏకమై యెడారిలా మారిపోయాయి. ఆ అమ్మాయి చప్పున యిటు ముఖం త్రిప్పగానే రావు ఆమె కళ్ళల్లో నీరు కదలటం చూశాడు. చొరవ చేసుకొని- "ఈ జాగా నచ్చలేదా?" అని ప్రశ్నించాడు.

ఇతనిలో ఏం విశేషం చూసిందో ఒక్కసారి కళ్ళల్లోనికి నిదానించి చూసింది. గోవా వచ్చాక రావుకు తొలిసారి శరీరమంతా పులకరించింది.

"ఎందుకు నచ్చదు?"

"ఎందుకు నచ్చిందో తెలుసుకోవచ్చా?"

"మా అమ్మకు పోర్చుగీసు భాష వచ్చేది. నన్ను దోనా అని పిలిచేది. అది గౌరవమైన పదమట. ఈ ప్రదేశంలో నాపేరు కలిసివుంది. అదొక కారణం కాకూడదా?"

ఆలా అంటుండగానే ప్రక్కనేవున్న మర్రిచెట్టుమీద కుప్పలు కుప్పలుగా కాకులు కూడి అరుస్తున్నాయి. అటువేపు తిరిగి నిదానించి చూసి, గబగబ తిరుగు ముఖం పట్టింది అలా చూస్తుంటగానే బోటు క్లబ్బుదాటి, పీచి ఒడ్డున నున్న

## బారాత్ గుఱ్ఱం

ఉత్తర హిందూ దేశంలో, పెళ్ళిళ్ళలో పెళ్ళికొడుకుని విడిది ఇంటి నుంచి ఆడపెళ్ళివారి ఇంటికి గుఱ్ఱం మీద వూరేగిస్తూ, మగపెళ్ళి వారందరూ తరలి రావటం అనేది ఒక ఆచారం. దీని కోసం ఒక టాంగా గుఱ్ఱాన్ని మాట్లాడుకుంటూ వుంటారు. గుఱ్ఱాన్ని తోలేవాడు దానికి చక్కగా అలంకరణ చేసి తీసుకువస్తాడు. ప్రతి సందు మలుపు లోనూ రాసేపు ఆపుతూ బ్యాండు మేళం తమ ప్రజ్ఞని ప్రదర్శిస్తుండగా, మగపెళ్ళి వారు డ్యాన్సులు చేస్తూ వూరేగింపుగా వెడుతూ వుండడం జరుగుతూ వుంటుంది. దీనినే హిందీలో "బారాత్" అంటారు. ఒక సారి మేము రైల్వే స్టేషన్‌కి ఒక టాంగా



ఎక్కి వెళ్ళవలసివచ్చింది. రైలు టైము అయిపోతోందనే తొందరలో మేము వున్నాం. గుఱ్ఱం ప్రతీ మలుపులోను ఆగిపోయి వెళ్ళనని మొరాయిస్తోంది. అపుడు మా టాంగావాడు క్రిందకు దిగి గుఱ్ఱానికి యెదురుగా వెళ్ళి, రెండు మూడు నిమిషాలు డాన్సు చెయ్యటం వచ్చి అదిలించగానే కదలటం. ఈ విధంగా చెయ్యటం చూస్తుంటే మాకు నవ్వాగక "యేమిట్రా నాయనా" అంటే దానికి వాడు యిది "బారాత్ గుఱ్ఱం" బాబూ! అని చెప్పాడు. మేము యిలా డాన్సులు చూస్తూ స్టేషను చేరేసరికి యెక్కవలసిన ట్రైను రాస్తా దాటిపోయింది.

-పామరాజు విజయలక్ష్మి

టూరిష్టు కాటేజీలను దాటుకుంటూ తీరంలో యిసుకపై కూలబడిపోయింది. వెండిలాంటి యిసుక పరుపుమీద బంగారం బొమ్మలా వున్న డోనా దగ్గరకు తన ముత్యాల్లాంటి పళ్ళు వెలిగించుకుంటూ వెళ్ళాడు.

రావును చూడగానే "ఎవరూ లేనిది మీ రొక్కరే నా దగ్గరగా వచ్చి నా విచారం పంచుకోడానికి ప్రయత్నించారు. చెప్పకా చెయ్యకా పరుగెత్తివచ్చాను-క్షమించండి"

"కాకులంటే మీకంత భయమా?"

"ఆ చెట్టుపై పామును చూడలేదూ?"

ఆకాశపు ఎడారి బీటలుదేరిన నల్ల రేగడిలా మారుతోంది.

"ఒంటరిగా వచ్చారేం?"

"ఎవరైనా గోవా ఏదో వెతుక్కుంటూనే వస్తారుగా! నా జోకిని యెంచుకోడానికే యిక్కడకు వచ్చాను"

డోనా నవ్వింది. ఎవరగా లంగరు వేసుకున్న ఓడలు దీపాల తోరణాలు వెలిగాయి. ఇక్కడ గులాబీలు వారం రోజులైనా విడినా రెక్కలు రాల్చవు! ఈ అమ్మాయి వెన్నెల్లో నారింజ రంగు గులాబిలావుంది. ఆమెకు దగ్గరగా జరిగాడు. వెన్నెల దువ్వుతున్న కెరటాలు వీళ్ళ దగ్గరగా వచ్చి పోతున్నయ్.

"ఆ కెరటాలు పాముల్లాలేవూ?" అంది డోనా.

"మీకు ప్రతి చోటా పాము కనిపిస్తోంది. ఇంత పిరికి యెలా వచ్చింది?" అన్నాడు.

ఆమె చప్పున లేచి కూర్చొని కాస్త వట్టిన గొంతుతో "నన్నేం చెయ్యమంటారు? నాకు అన్నీ అనుమానాలే. అన్నీ భయాలే! నా పుట్టుకతో రాలేదు. మా అమ్మ అంత వేగిరం యెందుకు గతించాలి? మా నాన్న నా కళ్ళ యెదరగా ముసుగు తల్లులను మార్చాడు. కామకలా పాలు నా కళ్ళ యెదరగా సాగించాడు. ప్రేమతో పుట్టాను. కానీ ప్రేమతో యెవరూ పెంచలేదు. ప్రేమించగలనన్న సాహసంతో పరుగెత్తుకొని వచ్చాను."

ఆవేశం తగ్గలేదు. "నేను వచ్చిన దగ్గర నించీ చూస్తున్నాను మమ్మల్ని యెందుకిలా వెలివేస్తున్నారు? మేం మీ దేశం పవిత్రతను కాల్చేస్తున్నామట! మేం అర్థంలేదు. మా డబ్బు కావాలి. చూడండి — ఆ కాటేజీ- ఒక రోజు గడపడానికి అద్దె నాలుగు వందలు. ఏ విషయాల్లో మేం విసిగెత్తి వదల్చుకోలేకపోతున్నామో. దాని గురించే మీరు ప్రాకులాడుతున్నారు. ఈ దేశం ఆతిథ్యం స్వీకరించడానికి వచ్చానుగానీ యిక్కడ అడవి జంతువులని చూడ్డానికి కాదు"


ఆమె ఆవేశం ఆకాశానికి అంటిందేమో మెరుపులై బరువెక్కిన నల్ల మేఘాలను యిటువేపు కదిలాయి. నాలుగు జల్లులు పడగానే రావు లేచిపోతుంటే ఆమె చెయ్యి పట్టుకుని కూర్చోబెట్టా.

'వర్షం....వర్షం....తల్లిలాంటిదీవర్షం.'

ఆమె తడిసిన బట్టలమీద వెన్నెల నాట్యం చూసి ఆమెను లేవనెత్తాడు చేతిని నడుం చుట్టూ పోనిచ్చి కొంతదూరం నడిచి మెల్లిగా ఆ వేళ్ళను బొడ్డువరకూ పోనిచ్చాడు. కాటేజి చేరుకున్నాక ఆమె ఒక సిగరెట్ పేకెట్లో సిగరెట్ తీసి వెలిగించింది.

"ఇది మీకు వద్దు?" అంటూ పెట్టెలో యింకో పేకెట్ తీసి అతనిచేత కాల్పించింది. సిగరెట్ తాగుతూ బాత్‌రూమ్‌కి వెళ్ళి తడిసిన బట్టలు మార్చి పల్చని మస్లిన్ గౌను వేసుకునివచ్చి యెదరగా కుర్చీలో కూర్చుంది. రావు అప్పటికే తన టెర్లిన్ దుస్తులు ఆరవేసి ఆమె యిచ్చిన ఆడ పైజామా వేసుకున్నాడు.

## వర్ధమాన క్రీడాకారులు



# సూర్యప్రకాష్

విశాఖపట్నానికి చెందిన సూర్యప్రకాష్ ప్రతిభావంతుడైన 'స్టాపర్' బ్యాక్. మంచి డిఫెన్సు ఆటగానికి కావలసిన నెమ్మది, నేర్పు అన్నీ సూర్యప్రకాష్‌లో వున్నాయి అందుకే అరుణ్ ఘోష్ అంతటి సమర్థవంతుడైన ఆటగానిగా ప్రకాశించ గలడని ప్రముఖ భారతీయ పుట్‌బాల్ క్రీడాకారుడు యస్. వరహాలు ప్రశంసించారు.

"స్టాపర్‌గాను, సైడ్ బాక్‌గాను" సూర్యప్రకాష్ రాణించగలడు పదహారవ ఏటనే విశాఖ అత్తిలి సూరిబాబు పుట్‌బాల్ క్లబ్ ఆటగానిగా అనేక పోటీలలో ఆడి ప్రశంసలు పొందాడు. ఇతనిలోని నైపుణ్యతను తీర్చిదిద్దారు. ప్రముఖ పుట్‌బాల్ కోచ్ హుసేన్ ఖాన్.

1974లో షిమోగాలో జరిగిన అఖిల భారత గ్రామీణ పుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ జట్టుకు, విశాఖకు చెందిన సూర్యప్రకాష్ సారధి. మరుసటి సంవత్సరం గౌహతీలో జరిగిన ఛాంపియన్‌షిప్‌లో కూడా ఆడాడు. అనేక టోర్నమెంటులలో అతి సమర్థవంతుడైన స్టాపర్‌గా గుర్తింపు, ప్రశంసలు పొందాడు. అగ్రగామి ఆటగాడు యస్. వరహాలు తర్ఫీదులో ఆటలోని కిటుకులు ట్యాకలింగ్, కవరింగ్, షూటింగ్, పాసింగ్, ట్రాపింగ్, హెడ్డింగ్‌లలో నైపుణ్యము సాధించాడు.

విశాఖపట్నం జిల్లా పుట్‌బాల్ అసోసియేషన్ ఎలివన్ జట్టుతో కోయంబత్తూరు, మద్రాసు విఠల్ ట్రోఫీ, నిజాం, గోల్డ్ కప్ మొదలగు అనేక టోర్నమెంటులలో ఆడాడు.

ప్రస్తుతం "నావల్ డాక్ యార్డ్" జట్టులో ఆడుతున్నాడు. ఇటీవల నావల్ డాక్ యార్డ్ విజయములకు ప్రకాష్ తోడ్పాటు ఎంతో గలదు- కలకత్తా పుట్‌బాల్ రంగములో తన ప్రతిభ కనపరచాలి అనే ఆశయంతో కృషిచేయుచున్న ఆంధ్ర పుట్‌బాల్ వర్ధమాన క్రీడాకారుడు.

— వ.:.నరవ్

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన మొదల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address

Samaj Kalyan (R.L. 78)

(P. o) Katri Sarai (Gaya)

# ఆనందమార్గం

ఒక హోటల్లో ఇద్దరు ఒక టేబులు వద్ద సర్వరుకు ఆర్డరిచ్చి ఫలహారంకొరకై వేచి వేచి విసిగిపోయారు.

ఒకతను: చూడండి నేను టిఫినుకై ఆర్డరిచ్చి ఒక గంట దాటింది. ఇంత వరకు సర్వర్ ఆచూకీలేదు అన్నాడు.



రెండవ అతను: మీరు ఎంతో నయం. నేను ఆఫీసుకి వెళ్ళేటప్పుడు ఆర్డరిచ్చాను. ఇప్పుడు ఇంటికి తిరిగిపోతున్నాను. టిఫినుకై వస్తే ఇంకా తేలేదు ఆ సర్వర్.

★

## మర్యాద లేఖ

ఒక బ్యాంకి మేనేజర్ యిబ్బందిపెట్టే కాతాదారుల అక్కౌంట్లు చూస్తూ, ఒక ఆసామికి యిలా చాలా మర్యాదగా రాశాడు: ఆర్యా, మీ కాతా చూసినపుడు మేము మీ అమ్మగారికంటే ఎక్కువ సేవ మీకు చేశామనిపిస్తోంది మీ బాకీని పది మాసాలకు మించి మోశాము. చిత్తగించవలెను—భాస్కరరావ్

★

## ఉచ్ఛారణా సమస్య

ఒక బ్యాంకి మేనేజర్ హోటల్లో మెనూ కార్డు చదువుతూ యిలా సూత్రీకరించాడు: వస్తువు పేరు ఎలా చదవాలో తెలీకపోతే దాని ఖరీదు నువ్వు భరించలేనంత వుంటుంది అన్నమాట!

★

ఒక దేవాలయం ముందర ఇలా వ్రాసి వుంది: "ఇచ్చట భక్తికే ప్రాధాన్యం."

ఒక నాస్తికుడు "భ"కు కొమ్మిచ్చి "భు"గా మార్చి చక్కాపోయాడు.

మరుసటి దినం వచ్చిన దేవాలయ అధికారులు అది చదివి కుంచించుకుపోయారు.

—కె. చంద్రశేఖర్

ఆమె సిగరెట్ మీద సిగరెట్ వెలిగిస్తోంది ఇద్దరూ ఆకలి మరచిపోయారు. ఆమె తన శరీరం గురించి మరచిపోతుంటే అతడు మరింత దగ్గరగా కదులుతున్నాడు.

"మీ పేరు?" మత్తుగా అడిగింది.

"రావ్."

"రావ్! నా వేపు అలా నిదానించి చూడకు. నిదానించి చూస్తే మనిషిలో నాకు పాము కనిపిస్తుంది. నేను యెవర్నో తెలుసా?"

"డోనా."

"నాకు పశువుగా బతకాలని లేదు. మనిషిగా బతకాలని వుంది."

"మంచిది, అలాగే బతకండి."

"నాలో కామంతోపాటు విశ్వాసం వుంది. భక్తివుంది. నేనో పూలహారాన్ని. కనపడని దేవుని మెడలో వెయ్యాలనిలేదు. నా లోటుపాట్లను క్షమించి, నన్ను లాలించి ప్రేమించే మగాడి మెడలో వెయ్యాలని.... వెతుక్కుంటూ ఈ దేశం వచ్చాను. కానీ... కానీ...."


చప్పున మౌనం. ఆవేశం సృష్టించిన కన్నీరు ముత్యాల్లా మెల్లగా రాలుతుంటే తన ముత్యాలలాంటి పళ్ళు సిగ్గుతో మూత బడ్డాయి. ఆమె చప్పున లేచిపోయింది. జోగుతూ రావు చెయ్యిపట్టుకుని పరుపు మీదకు వేస్తూ,

"రావ్! నన్ను ముట్టుకుని నాలో ఆశలు రేకెత్తించావ్. నా గుండెల్లోనికి చూస్తున్నావ్. నువ్వే నా ఆఖరి ఆశ. నన్ను లాలించు.... పాలించు నాకు శాంతిని ప్రసాదించు. నాది అనేది అంతా నీ పరం చేస్తాను. నీకు భార్యగా, నీ పిల్లలకు తల్లిగా ఒక పవిత్ర బంధంతో బ్రతుకుతాను...."

అలా ఏకవచన ప్రయోగంతో ఏవేవో మాట్లాడుతోంది కొంతసేపటికి లైట్లు "డిమ్" అయ్యాయి. కానీ బయట వెలుగుతున్న వెన్నెలతో ఆమె శరీర ఛాయ పోటీ పడుతోంది చందమామ అతని చేతికి దొరికిపోయింది. అర్ధరాత్రి, రావుకు గోవాలో కోవా దొరికింది. ఆమెను అందమైన గులాబిలా చూడలేదు, ఒక పశువు అనుకుని నలిపివేశాడు.

అక్టోబరు వేడి వెన్నెల్లో తడిచి అర్ధరాత్రికి చల్లబడి చలిగాలిగా వీచింది. చుట్టూ సముద్ర రోదన తప్పించి యింకేమీ వినపడలేదు. ప్రకృతికన్నా పూర్తి నగ్నంగా ఆమె పడివుంది. ఆమెను అలసటా. సిగరెట్లలోని మత్తూ రెండూ కలిసి శవంలా నిద్దర పుచ్చాయి. రక్తం తాగిన పులి పారిపోయింది.

## బాల గోపాలం



మొదటి పుట్టినరోజు చేసుకుంటోంది మహిత
ఏదైనా రాయాలని వుంది మంచి కవిత

ఫొటో: కస్నేని శ్రీకృష్ణమూర్తి, విజయవాడ

మరుసటిరోజు. పది గంటలకల్లా టూరిష్టుబస్సు 'డోనా పౌలా' బోటుక్లబ్బు యెదరగా ఆగింది. వివిధ రాష్ట్రాలు, దేశాల నించి వచ్చిన యాత్రీకుల నందరినీ నిల్చోబెట్టి అరుస్తున్నాడు గైడు.

"ఈ చక్కని ప్రదేశంపేరు 'డోనా పౌలా.' ఈ పేరెందు కొచ్చిందో తెలుసా? డోనాపౌలా పోర్చుగీసు గవర్నరుకూతురు. ఆమె మామూలు సిపాయిని ప్రేమించింది. తండ్రి తెలుసుకున్నాడు. ఆ సిపాయిని తిరిగి పోర్చుగల్ పంపేశాడు. అతని కోసం యెదురు చూసి, చూసి, చివరకు నిరాశతో ఆ ప్రేమికురాలు, యిదిగో, యిక్కడే సముద్రంలోపడి ఆత్మహత్య చేసుకుంది."

ఆ గుట్టమీద స్తంభాల మహల్‌దగ్గర నిల్చున్న ఒక యువకుడు అంతలో అరిచాడు "అదిగో అదేదో శవం తేలుతున్నట్లుంది."

బైనాక్యులర్‌తో వున్న ఒక టూరిస్టు గబగబ ఆ సముద్రంలోనికి చూస్తూ "చక్కని యువతి శవం" అన్నాడు.

టూరిస్టు కాటేజ్‌లోని డ్రెస్సింగు టేబిలు అరలో పోలీసులకు ఒక చీటీ దొరికింది.

"ఈ పశు ప్రపంచంలో నాకు యింక బతకాలని యిష్టంలేక....

డోనా."

★